

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ మను చౌదరి

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి.. 86 దరఖాస్తుల స్వీకరణ

మేడ్చల్, జూన్ 16(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రజావాణి దృష్టికి వచ్చిన సమస్యలను జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్‌రెడ్డి, డీఆర్‌వో హరిప్రియలతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చి వారి సమస్యలను పరిష్కారిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కాగా, ప్రజావాణిలో మొత్తం 86 దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రవతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. కాగా, ప్రజావాణిలో అందిన దరఖాస్తులపై అధికారులు మొక్కుబడిగా స్పందిస్తున్నారనే విమర్శలున్నాయి. ఫిర్యాదులను పరిష్కరించాలి లేదా తిరస్కరించాలి అనే కోణంలోనే ఇప్పటి వరకు అధికారుల తీరుగా ఉందని ఆరోపణలున్నాయి. కొత్త కలెక్టర్ అయినా తమ సమస్యలపై దృష్టి సారిస్తారా అని జిల్లా ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

డీజిల్‌కు డబ్బుల్లేవ్.. ట్రాక్టర్లు నడపలేం

ఎంపీడీవోకు తాళాలు ఇచ్చిన కార్యదర్శులు

పరిగి, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయితీల్లో ట్రాక్టర్లు, ఇతర అవసరాలు, నిర్వహణ తమతో కాదని, పంచాయితీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం పరిగి ఎంపీడీవోకు వినతిపత్రాన్ని అందజేశారు. దాంతో పాటు డీజిల్‌కు డబ్బుల్లేవ్.. ట్రాక్టర్లు నడపలేమంటూ ట్రాక్టర్ల తాళాలను సైతం ఎంపీడీవోకు అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత 2024 ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు గ్రామాల అభివృద్ధికి ఏలాంటి నిధులు విడుదల చేయడం లేదన్నారు. అప్పటి నుంచి సొంత డబ్బుతో పనులు చేస్తున్నామన్నారు. దీంతో ఆర్థికపరమైన విధులను బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పలు గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఈ నెలాఖరుకు నోటిఫికేషన్ వస్తుందన్న మంత్రి పొంగులేటి ప్రకటనతో ప్రధాన రాజకీయ పార్టీలు, నేతలు అప్రమత్తమయ్యారు. తొలుత జరిగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావహులు సన్నద్ధమవుతున్నారు. అధికారులు కూడా ఎలక్షన్స్ నిర్వహణకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు. ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు బ్యాలెట్ బాక్సులు కూడా సిద్ధం చేశారు. జిల్లా పరిషత్ ఎన్నికలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల గుర్తులతో పాటు స్వతంత్ర అభ్యర్థుల కోసం మరికొన్ని గుర్తులు సిద్ధం చేస్తున్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఎన్ని విడతలుగా నిర్వహిస్తారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.



పల్లెల్లో సందడి!

మొదలైన స్థానిక ఎన్నికల హడావిడి

మంత్రి పొంగులేటి ప్రకటనతో నేతలు సన్నద్ధం


తొలుత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు

ఇప్పటికే ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు

బీసీ రిజర్వేషన్లపై ఇంకా సందిగ్ధత

మేడ్చల్ జిల్లాలో మున్సిపల్ పోరే

అధికార పార్టీకి సవాల్‌గా ఎన్నికలు



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

స్థానిక ఎన్నికలకు ఈ నెలాఖరులో నోటిఫికేషన్ రానునన్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేసిన ప్రకటనతో పల్లెల్లో సందడి నెలకొంది. ఆదివారం ఖమ్మం జిల్లా కూసుమంచి పర్యటనలో ఆయన స్థానిక ఎన్నికలపై కీలక ప్రకటన చేశారు. తొలివిడత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహిస్తామని.. రెండో విడత పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఈ నెలాఖరుకే నోటిఫికేషన్ వస్తుందని చెప్పారు. దీంతో పల్లెల్లో ఎలక్షన్ సందడి మొదలైంది. ఆయా రాజకీయ పార్టీలు, నేతలు స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఆశావహులు పోటీకి సన్నద్ధమవుతున్నారు. తమ పార్టీ పెద్దలను కలిసి ఈ సారి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. నగర శివార్లలో ఎన్నికలకు భారీగా ఖర్చయ్యే అవకాశం ఉండడంతో అంగబలంతో పాటు ఆర్థికబలంగా ఉన్న నేతల

మిగతా 7వ పేజీలో...

స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ 42శాతం అమలు చేసే విషయంలో ప్రభుత్వం నుంచి ఇంకా స్పష్టత రాలేదు. బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని ఇటీవల కాంగ్రెస్ ముఖ్యనేతలు ప్రకటించారు. అయితే దీనిపై ఇంత వరకు ఎలాంటి ప్రకటన రాలేదు. బీసీలకు రిజర్వేషన్ల కోటాను 42శాతం చట్టబద్ధంగా పెంచేందుకు అనేక చిక్కుముడులు ఉండడంతో ప్రభుత్వం ఆచి తూచి వ్యవహరిస్తోంది. ఈ విషయంపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పెంపు జరగాలంటే రాజ్యాంగ సవరణ జరగాలి.. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ 42శాతం సీట్లు బీసీలకు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అయితే తరువాత రిజర్వేషన్లు పెంచాలని బీసీ వర్గాల నుంచి డిమాండ్ పెరగడంతో ఈ ప్రక్రియ పూర్తిచేసిన తరువాతనే స్థానిక ఎన్నికలు పెడతామని కాంగ్రెస్ పెద్దలు ప్రకటించారు.

బీసీ రిజర్వేషన్‌పై సందిగ్ధత

ఉమ్మడి జిల్లాలో స్థానాల సంఖ్య

జిల్లా	జెడ్పీటీసీ	ఎంపీటీసీ	పంచాయతీలు
రంగారెడ్డి	21	232	531
వికారాబాద్	20	229	594



సమావేశంలో మాట్లాడుతున్న విశ్వనాథం

కలిసి పనిచేస్తే విజయం మనదే

నవాబుపేట, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేస్తే విజయం మనదేనని ఏఐసీసీ జాతీయ కార్యదర్శి విశ్వనాథం అన్నారు. నవాబుపేట మండల కేంద్రంలోని లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్‌లో సోమవారం జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పార్టీ కోసం పని చేసే వారికి సముచిత స్థానం దక్కుతుందన్నారు. సమావేశంలో టీపీసీసీ కార్యదర్శి ధారాసింగ్ నాయక్, రాష్ట్ర డెయిరీ కార్పొరేషన్ చైర్మన్ అమితిరెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, భీమ్ భరత్, వెంకటయ్య, సామ వెంకటిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాములు, సంజీవ్‌రెడ్డి, ఎక్బాల్, ప్రసాద్, శివప్రసాద్ పాల్గొన్నారు.



వార్డెన్‌తో మాట్లాడుతున్న అధికారులు

మెనూ ప్రకారం భోజనం అందించాలి

మోమిన్‌పేట్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి సుబ్బలక్ష్మి అన్నారు. మోమిన్‌పేట్ ఎస్సీ వసతి గృహాన్ని సోమవారం ఎస్‌డబ్ల్యూ అధికారి శుక్రవర్ధన్‌రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. తాగునీరు, పారిశుధ్యం నిర్వహణ, మరుగుదొడ్లు, మూత్రశాలలతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. వసతి గృహంలో పలు సమస్యలు ఉన్నాయని వార్డెన్ తెలపడంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ముమ్మరంగా 'నవోదయ' పనులు

ఈ ఏడాది తరగతులు ప్రారంభించేలా చర్యలు 7

పెద్దచెరువు కట్టకు ముప్పు 8

నవాంద్గి చెరువు తూము వద్ద గండి.. కట్ట తెగే అవకాశం

శిథిలావస్థలో నీటి కాలువలు



సత్తాచాటిన బాలికలు

ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

వికారాబాద్‌లో 46.65 శాతం, మేడ్చల్ జిల్లాలో 48.68 శాతం ఉత్తీర్ణత

వికారాబాద్/మేడ్చల్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ ఫలితాల్లోనూ వికారాబాద్ జిల్లాలో బాలికలే పైచేయి సాధించారు. సోమవారం ప్రకటించిన ఫలితాల్లో గతేడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించారు. ఇంటర్ ఫలితాల్లో ఫస్టియర్‌లో 56.64 శాతం, సెకండియర్‌లో 36.66 శాతం ఉత్తీర్ణత మాత్రమే ఉత్తీర్ణత సాధించిన విషయం తెలిసిందే. కాగా, ఇంటర్ ఫస్టియర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు జనరల్ విభాగంలో 3,810 మంది విద్యార్థులు

మిగతా 8వ పేజీలో...

మొదటి సంవత్సరం (జనరల్ విభాగం)	హాజరు	ఉత్తీర్ణత	శాతం
బాలురు	1,913	932	48.72
బాలికలు	1,897	1,187	62.57
మొత్తం	3,810	2,119	55.62
ఒకేషనల్ విభాగం			
బాలురు	246	137	55.69
బాలికలు	211	161	76.30
మొత్తం	457	298	65.21

ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను గౌరవించాలి



విద్యార్థులకు యూనిఫాం అందిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

విద్యార్థులకు కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచన

ప్రజావాణిలో 84 అర్జీల స్వీకరణ

వికారాబాద్, జూన్16 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను గౌరవిచాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ విద్యార్థులకు సూచించారు. సోమవారం వికారాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ, లర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహణపై అవగాహన కల్పించే సమావేశాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్‌ఎల్‌ఎన్, ఎల్‌ఐపీ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మౌలిక సామర్థ్యాలు పెంపొందుతాయన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల నృత్య ప్రదర్శనను ఆసక్తిగా తిలకించిన కలెక్టర్ తన చిన్ననాటి ఉపాధ్యాయురాలు తారబాయిని స్మరించుకున్నారు. ఆమె బోధన వల్లనే తాను ఈ స్థాయికి వచ్చానని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు యూనిఫామ్స్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన టీఎల్‌ఎం స్టాల్స్‌ను

మిగతా 8వ పేజీలో...

బడిబాట.. ఉత్తిమాట!

క్షేత్రస్థాయిలో కనిపించని ఉపాధ్యాయుల ప్రచారం

నేతల, యాజమాన్య కమిటీల స్పందన కరువు

ఇప్పటివరకు కేవలం 2,079 మంది చేరికలు

నీరుగారుతున్న విద్యాశాఖ లక్ష్యం

మేడ్చల్, జూన్ 16(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఐదేళ్లు నిండిన చిన్నారులను గుర్తించి పాఠశాలల్లో చేర్పించేందుకు చేపట్టిన బడిబాటపై విద్యాశాఖ అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. 6న ప్రారంభించిన ఈ కార్యక్రమం 19న ముగియనుంది. స్థానికుల సహకారలేమి, ఉపాధ్యాయుల అనాసక్తి ఫలితంగా బడిబాట పట్టే విద్యార్థులు కరువయ్యారు. జిల్లాలో ప్రభుత్వ యాజమాన్య పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు మొత్తం 515 ఉన్నాయి. వీటి పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల నుంచి సేకరించిన సమాచారం మేరకు ఐదేళ్లు నిండిన చిన్నారులను ఒకటో తరగతిలో పాఠశాలల్లో చేర్చాల్సి ఉంటుంది. బడిబాట ప్రారంభమైన తొలి రోజున

మిగతా 8వ పేజీలో...



నేతల నుంచి స్పందన కరువు

ప్రభుత్వం ఏటా నిర్వహించే బడిబాటకు ఈ ఏడాది స్థానిక నేతల నుంచి పూర్తి సహకారం కరువైంది. ప్రజాప్రతినిధులు లేకపోవడంతో ఆయా పార్టీల నాయకులు, పాఠశాల యాజమాన్య కమిటీల నుంచి అనుకున్న మేరకు సహకారం లభించకపోవడంతో బడిబాటలో ఎక్కువ మంది చేరలేకపోయారని ఉపాధ్యాయులు వాపోతున్నారు. బడిబాట మొదటి రోజు ఉత్సాహం కనబర్చిన వారు ఆ తర్వాత ఈ కార్యక్రమానికి దూరంగా ఉంటున్నారు. ఇప్పటికైనా ఇటు విద్యాశాఖ అధికారులు అందరి సమన్వయంతో బడిబాట కార్యక్రమ లక్ష్యాన్ని నెరవేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో సిల్వర్ మెడల్

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 16(ఆంధ్రజ్యోతి) : ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, అంకుశాపూర్ ప్రిన్స్‌టన్ కళాశాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల(మహేంద్రహిల్స్) కళాశాల విద్యార్థులు హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో వెండి పతకం సాధించారు. నల్లగొండలో జరిగిన 47వ జూనియర్ బాలబాలికల జిల్లా హ్యాండ్‌బాల్ పోటీల్లో కళాశాలకు విద్యార్థులు మీనాక్షి, నందిని, శ్రీలత సత్తా చాటారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ స్నేహలత, కోచ్ పద్మిని గుప్తా, పీడీ రామలక్ష్మయ్య, శేషకుమారి వారిని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలచాలని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు.

రైతన్న సంబురం

రైతు భరోసా నిధులు విడుదల



జిల్లాకు మొత్తం రూ.384.39 కోట్లు

సోమవారం 1.62 లక్షల రైతుల ఖాతాల్లో

రూ.98.99 లక్షలు పెట్టుబడి సాయం జమ

పెట్టుబడి సాయం పంపిణీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రైతు భరోసా నిధులు విడుదల చేసింది. దీంతో జిల్లాలోని అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ జిల్లాలోని *3,18,447* మంది రైతులకు రూ.*384,39,28,387* రైతు భరోసా పెట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, సోమవారం రాత్రి వరకు *1,62,596* మంది రైతుల ఖాతాల్లో రూ.*98,99,42,656* పెట్టుబడి సాయం జమ చేశారు.

-వికారాబాద్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

6

వికారాబాద్ జిల్లా సమాచారం

మండలాలు	20
మొత్తం రైతులు	3,18,447
ట్రెజరీకి పంపింది	రూ.163.74 కోట్లు
రైతుల సంఖ్య	2,05,637

రామలింగేశ్వరుడికి రుద్రహోమం



రుద్రహోమం నిర్వహిస్తున్న అర్చకులు

కీసర రూరల్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): పరమేశ్వరుడికి ప్రీతి పాత్రమైన సోమవారం రోజున కీసర గుట్ట రామలింగేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు తరలి వచ్చారు. ఆలయ ప్రాంగణంలో గణపతి హోమం, రుద్రహోమం, గర్భగుడిలో స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులను స్వామి వారి అభిషేకాలకు అనుమతించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ప్రదోశకాల పూజ అనంతరం స్వామివారికి పవళింపు సేవ నిర్వహించారు.

సీసీఐ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి


జీతాలు పెంచాలని కర్మాగారం వద్ద ఆందోళన చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

తాండూరు రూరల్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): తమ రోజువారీ వేతనం పెంచాలని ప్యాకింగ్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులు విధులు బహిష్కరించి సీసీఐ కర్మాగారం ఆవరణలో ఆందోళన చేశారు. సోమవారం కరన్ కోట్ సీసీఐ కర్మాగారంలో పనిచేస్తున్న అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, హైస్కిల్డ్ కాంట్రాక్ట్ కార్మికులు తమ వేతనాల చెల్లింపుల్లో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆందోళన చేశారు. పీఎఫ్ కూడా సకాలంలో కట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్‌స్కిల్డ్ వర్కర్లకు రోజుకు రూ.783, సెమీస్కిల్డ్‌కు రూ.868, హైస్కిల్డ్ కార్మికులకు రూ.1,035ల చొప్పున చెల్లించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం వీరికి వరుసగా రూ.450, రూ.510 మాత్రమే చెల్లిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. జీతాలు పెంచాలని, గత అక్టోబర్ 5న పర్సనల్ మేనేజర్‌కు వినతిపత్రమిచ్చినా పట్టించుకోవడం లేదని కార్మికులు వాపోయారు. కార్మికుల పొట్ట కొడుతున్న లేబర్ కాంట్రాక్టర్ కిషన్‌రావు కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై కేంద్ర కార్మిక శాఖ మంత్రికి, ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేస్తామన్నారు.కార్యక్రమంలో కార్మికులు దస్తప్ప, మోహన్, సంజీవ్, నరేష్, ఆనంద్, తాహెర్‌పాషా, నూరి పాల్గొన్నారు.

తేలిక పాటి వర్షానికే రైతు వేదికలోకి నీరు


రైతు వేదికలో నిలిచిన వాన నీరు

మర్పల్లి, జూన్16, (ఆంధ్రజ్యోతి): రూ.22లక్షలతో కట్టిన రైతు వేదిక చిన్న పాటి వర్షాలకు ఉరుస్తోంది. సిరిపూరం రైతు వేదికలో సోమవారం రైతు నేస్తం కార్యక్రమానికి రైతులు హాజరయ్యారు. లోపలికి వాన నీరు రావడంతో అధికారులు, రైతులు ఇబ్బందిపడ్డారు. మూడేళ్లకే రైతు వేదిక ఉరుస్తోందని వాపోయారు.

రైతన్న సంబురం

- రైతు భరోసా నిధులు విడుదల
- ఖాతాల్లో జమవుతున్న డబ్బు
- తొమ్మిది రోజుల్లో అందరికీ పెట్టుబడి సాయం


గొట్టిముక్కుల రైతు వేదిక నుంచి సీఎం రేవంత్‌రెడ్డి కార్యక్రమాన్ని వీక్షిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డి తదితరులు

వికారాబాద్, జూన్ 16(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసింది. జిల్లాలోని 20 మండలాల్లో 539 గ్రామాల్లో 3,18,447మంది రైతులకు రూ.384,39,28,387 పెట్టుబడి సాయం అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించగా సోమవారం వరకు 2,71,524 మంది బ్యాంకుల ఖాతాల వివరాలను వ్యవసాయాధికారులు రూ.357.94 కోట్ల రైతు భరోసా నిధులకు సిఫారసు చేశారు. జిల్లాలో 2,05,637మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమకు రూ.163.74కోట్లను ట్రెజరీకి పంపారు. ఇదిలా ఉంటే సోమవారం రాత్రి వరకు 1,62,596 మంది రైతులకు సుమారు కోటి రూపాయలను ఖాతాల్లో జమచేశారు. తొమ్మిది రోజుల్లో రైతులందరికి రైతు భరోసా జమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. బొంరాస్‌పేట్ మండలంలో 13,685 మంది రైతులకు, దౌల్తాబాద్‌లో 19,599 మందికి, దుద్యాల్‌లో 11,325 మందికి, కొడంగల్‌లో 17,751మందికి పెట్టుబడి సాయం అందిస్తారు. చౌడాపూర్ మండలంలో 8,994మంది రైతులకు, దోమలో 16,302 మందికి, కులకచర్లలో 12467మంది, పరిగిలో 20,988 మందికి, పూడూరులో 20,164 మంది రైతులకు, బషీరాబాద్ మండలంలో 14,942 మందికి, పెద్దేముల్‌లో 15,578మందికి, తాండూరులో 14,931 మందికి, యాలాల్‌లో 15,134 మంది ఖాతాల్లో డబ్బు జమ చేస్తారు. బంట్వారం మండలంలో 7,886 మంది రైతులకు, ధారూరులో 16,209 మందికి, కోట్‌పల్లిలో 10,127 మందికి, మర్పల్లిలో 22,749 మంది రైతులకు, మోమిన్‌పేట్‌లో 17,671 మందికి, నవాబ్‌పేట్‌లో 20,077 మందికి, వికారాబాద్ మండలంలో 21,868 మంది రైతులకు రైతు భరోసా అందించనున్నారు.

గొట్టిముక్కులలో హాజరైన కలెక్టర్

జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన రైతు నేస్తం కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులు వీక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. రైతు వేదికల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాలకు వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేకాధికారులు హాజరయ్యారు. వికారాబాద్ మండలం, గొట్టిముక్కుల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డి తదితరులు హాజరై వీక్షించారు.

మేడ్చల్ జిల్లాలో 3,656 మంది రైతులకు...

మేడ్చల్, జూన్ 16(ఆంధ్రజ్యోతి ప్రతినిధి):మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో సోమవారం 3,656మంది రైతులకు ప్రభుత్వం వానాకాలం రైతు భరోసాను ఖాతాల్లో జమచేసింది. 3,656 మంది రైతులకు రూ.17,105,750 నిధులు ప్రభుత్వం జమచేసింది. జిల్లాలో 48 వేల రైతులున్నారు. వారిలో రెండు ఎకరాల్లోపు రైతులకు సోమవారం ప్రభుత్వం రైతు భరోసా నిధులు జమచేసింది. పంట పెట్టుబడి సాయం కింద గత ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టి. ఈ పథకం ద్వారా ఎకరానికి రూ.5వేల చొప్పున రైతుల ఖాతాల్లో వానాకాలం, యాసంగిలో జమ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ ఈ పథకాన్ని రైతు భరోసాగా కొనసాగిస్తూ ఎకరానికి రూ.6వేల చొప్పున మంజూరు చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఈ వానాకాలం 24,900ఎకరాల్లో అధికారులు పంటల సాగు అంచనా వేశారు. జిల్లాలో 49,395 మంది రైతులకు దాదాపు రూ.28కోట్ల రైతు భరోసా డబ్బు అందాల్సి ఉంటుంది. మొదటి రోజు 3,656 మంది రైతు లకు ప్రభుత్వం రైతు భరోసా నిధులు జమ చేసింది.

'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్

జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమాన్ని జిల్లా రైతులు మూడుచింతలపల్లి రైతువేదిక ద్వారా కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. కలెక్టర్ మను చౌదరి, జిల్లాలోని రైతులు, వ్యవసాయాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, హార్టికల్చర్ అధికారి శ్రీధర్, పెద్ద ఎత్తున రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి


శ్రీరంగవరం పాఠశాలను పరిశీలిస్తున్న ఎంపీ రాజేందర్

మేడ్చల్ టౌన్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యల పరిష్కారానికి తన వంతు సహాయసహకారాలు అందిస్తానని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధి పలు గ్రామాల్లో బీజేపీ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సైదోనిగడ్డ తండా, రావల్ కోల్ తండాల్లోని సమస్యలపై స్థానికులు ఆయనకు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, గర్భిణులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎంపీకి చెప్పారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగు నీరు పొలాల్లోకి చేరి వ్యవసాయ పొలాలు మురికి కుంటలుగా మారుతున్నాయని వాపోయారు. మురుగు నీటితో పంటలు వేసుకోలేక పోతున్నామని, వేసిన పంటలను కోసుకోలేక పోతున్నామని రైతులు తెలిపారు. శ్రీరంగవరంలోని ప్రభుత్వ పాఠశాలను ఎంపీ సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం సరిగా పెడుతున్నారా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని సమస్యలపై ఉపాధ్యాయులు ఎంపీకి వివరించారు. అనంతరం ఎపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ... కొత్తగా ఏర్పడ్డ ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధి గ్రామాల్లో సమస్యలేకుండా అధికారులు చర్యలు తీసుకునేలా కృషిచేస్తామన్నారు. స్థానికులు తెలిపిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రతీ గ్రామాన్ని పర్యటిస్తామన్నారు. ఎంపీ వెంట బీజేపీ రూరల్ జిల్లా మాజీ అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, నాయకులు నందారెడ్డి, దొడ్ల మల్లికార్జున్, పోచయ్య తదితరులు ఉన్నారు.

'ఆపరేషన్ కగార్'ను నిలిపివేయాలి


చేవెళ్లలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

చేవెళ్ల, జూన్ 16(ఆంధ్రజ్యోతి): 'ఆపరేషన్ కగార్' పేరిట మావోయిస్టులపై కొనసాగుతున్న హత్యాకాండను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి అన్నారు. ఈ నెల 17న చేపట్టే చలో ఇందిరాపార్క్ మహాధర్నా పోస్టర్‌ను సోమవారం చేవెళ్లలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌ను నిరసిస్తూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ ధర్నాకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభులింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, నాయకులు మక్బుల్, మంజులు, శ్రీకాంత్, లలిత, నర్సింలు, యాదమ్మ, పెంటయ్య పాల్గొన్నారు.

స్టైపండ్ కోసం మెడికోల నిరసన

- ఆందోళన చేస్తే సర్టిఫికెట్లు ఇవ్వం అని డీన్ బెదిరింపు


మహావీర్ మెడికల్ కాలేజీ వద్ద ఆందోళన చేస్తున్న పీజీ మెడికోలు

వికారాబాద్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): వికారాబాద్ మహావీర్ మెడికల్ కాలేజీలో హౌస్ సర్జన్లు, పోస్టు గ్రాడ్యుయేట్(పీజీ) విద్యార్థులు తమ స్టైపండ్ ఇవ్వాలని సోమవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. నాలుగు నెలలుగా స్టైపండ్ ఇవ్వడంలేదన్నారు. జీవో 59, ఎన్‌ఎంసీ గైడ్‌లైన్స్ ప్రకారం, హౌస్ సర్జన్లకు నెలకు రూ.25,906, పీజీ విద్యార్థులకు రూ.58,289 చెల్లించాలన్నారు. కానీ నాలుగు నెలలుగా ఇవ్వడం ఆందోళన చేశారు. కాలేజీ డీన్ డాక్టర్ ఐబీ రాజు విద్యార్థులతో మాట్లాడుతూ.. 'పీజీ సీటు ముఖ్యమా? స్టైపండా? అని ప్రశ్నించారని, పరీక్ష రాయాలంటే విధుల్లోకి రావాలని, లేదంటే ఎక్స్‌టెన్షన్లు వేస్తామని, అవసరమైతే సర్టిఫికెట్లు కూడా ఇవ్వం.' అని బెదిరించారని వైద్య విద్యార్థులు తెలిపారు.

రోడ్డులేని స్థలంలోకి వెళ్లేదెలా?

- హెచ్‌ఎండీఏ కార్యాలయం వద్ద ఓఆర్ఆర్ నిర్వాసితుల నిరసన



బంజారాహిల్స్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు స్థలాలు కేటాయించి అందులోకి వెళ్లేందుకు రోడ్డు ఏర్పాటు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఘట్‌కేసర్ కొండాపూర్ వాసులు అమీర్‌పేటలోని హెచ్‌ఎండీఏ కార్యాలయం వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.. ఔటర్ రింగ్ రోడ్డుకు వివిధ ప్రాంతాలకు చెందిన తాము భూములు కోల్పోయినట్టు చెప్పారు. నిర్వాసితులందరికీ ఘట్‌కేసర్ సమీప కొండాపూర్ శివారు 276 సర్వే నంబర్‌లో కొండ ప్రాంతాన్ని కేటాయించారన్నారు. 100ఎకరాల ప్రభుత్వ భూమి డెవలప్‌మెంట్‌కు 2008లో బొల్లినేని సీనయ్య అండ్ కంపెనీతో ఒప్పందం చేసుకున్నారన్నారు. సీనయ్య కంపెనీ సద్గంగా డెవలపర్స్‌కు సబ్ కాంట్రాక్ట్ ఇచ్చిందన్నారు. అయితే తూతూ మంత్రంగా పనులు చేసి ప్లాట్లకు రాళ్లు పాతి వదిలేశారని తెలిపారు. ప్లాట్లకు వెళ్లేందుకు రోడ్లు వేయలేదని, హెచ్‌ఎండీఏ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని ప్లాట్ల ఓనర్లు డిమాండ్ చేశారు.

కబ్జా చెర వీడిన క్రీడా ప్రాంగణం


తోలుకట్ట క్రీడా ప్రాంగణం స్థలంలో వేసిన కడీలు

మొయినాబాద్ రూరల్, జూన్16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడామైదనాల స్థలాన్ని కాజేసుందుకు కొందరు యత్నిస్తున్నారు. మండలంలోని తోలుకట్టలో గల సర్వే నంబర్ 134లో క్రీడామైదానం పక్కన నగరానికి చెందిన వ్యక్తికి కొంత జాగా ఉంది. అయితే తన స్థలాన్నిదాటి క్రీడా ప్రాంగణం స్థలం కబ్జాకు యత్నించాడు. జాగాకు ఏకంగా సిమెంట్ గోడలను నిర్మించాడు. దీనిపై సమాచారం అందుకున్న తోలుకట్ట మాజీ ఎంపీటీసీ రవీందర్‌యాదవ్ గ్రామస్తులతో కలిసి రెవెన్యూ సిబ్బందికి సమాచారం ఇచ్చి అక్రమలను తొలగించారు. నగరం నుంచి వచ్చి కొందరు ఇక్కడి స్థలాలను కబ్జా చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదన్నారు.

దాతర్ చెరువు కాలువ సర్వే


దాతర్ చెరువును పరిశీలిస్తున్న ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు

ఆదిభట్ల, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని కొంగర కలాన్ దాతర్ చెరువు కాలువను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించారు. చెరువు కాల్వను ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించి పాత కాల్వను పూడ్చి, కొత్త కాల్వను నిర్మిస్తున్నాడని కొంగరకలాన్ రైతులు మే 26న అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సోమవారం సర్వే నిర్వహించారు. డీఈఈ చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ.. కొంగరకలాన్ రైతుల ఫిర్యాదుతో రెండు దఫాలు క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. కాలువ పనులకు ఇరిగేషన్ నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. కాలువను ఆక్రమించారనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. కాలువ పొడుపు, వెడల్పు తెలియాలంటే రెవెన్యూ మ్యాప్ చూసి ఏ సర్వే నంబర్‌లో ఎంత మేర ప్రవహిస్తోందో గుర్తించి సర్వే చేశామని, సర్వే రిపోర్ట్ రాగానే హద్దురాళ్లు గుర్తిస్తామన్నారు. సర్వే రిపోర్ట్‌వస్తే కాల్వ పరిధి తెలుస్తుందన్నారు. రెండు, మూడు రోజుల్లో రిపోర్ట్ వస్తుందని, హద్దురాళ్లు పాతిస్తామని చెప్పారు. సర్వేయర్ సాయికృష్ణరెడ్డి, ఏఈ హరిత, ఫీల్డాఫీసర్ సాయికుమార్, రైతుల పాల్గొన్నారు.

ఊపందుకున్న సాగు పనులు

పత్తివైపు రైతుల మొగ్గు

పొలం పనుల్లో నిమగ్నమైన అన్నదాతలు కూలీలు

పెరిగిన కూలి రేట్లు, ట్రాక్టర్ల అద్దె



యాలాల, జూన్ 16(ఆంధ్రజ్యోతి): అడపాదడప కురుస్తున్న చిన్నపాటి వర్షాలతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. వారం రోజులుగా విత్తనాలు విత్తుకుంటున్నారు. యాలాల ప్రాంతంలో గతంలో కంది పంట సాగుచేయగా, రెండుమూడేళ్లుగా 80శాతం పత్తి సాగుకు మొగ్గు చూపుతున్నారు. రాస్నం, పగిడ్యాల్, ముద్దాయిపేట్, కమాల్‌పూర్, కోకట్, రామవాపూర్, దేవనూరు, యాలాల, సంగెంఖుర్దు, హాజీపూర్, అగ్గనూరులలో వారం రోజుల నుంచి సాగు పనులు జోరుగా కొనసాగుతున్నాయి.

పెరిగిన దుక్కుకం ఖర్చులు

ట్రాక్టర్లు, అద్దె నాగండ్ల రేట్లు పెంచేశారు. గత సంవత్సరం గంటకు ట్రాక్టర్ అద్దె రూ.వెయ్యి ఉండగా, ఈ సారి రూ.1200 తీసుకుంటున్నారు. అలాగే నాగండ్లు, గుంటకుల రేట్లు కూడా పెంచారని రైతులు వాపోతున్నారు. కూలి ధరలు సైతం పెరిగాయి. గతేడాది రోజు కూలి రూ.300 ఉండగా, ఇప్పుడు రూ.350 నుంచి రూ.400కు పెంచారని చెబుతున్నారు. అన్ని ధరలూ పెరుగుతున్నా తాము పండించే పంటలకు మాత్రం గిట్టుబాటు ధర రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



తుక్కుగూడ మున్సిపాలిటీలో అవగాహన కల్పిస్తున్న కమిషనర్ వాణి

పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత

మహేశ్వరం, జూన్16(ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతలో వ్యాపారులు, హోటళ్ల యజమానులు, ప్రజలు భాగస్వాములు కావాలని తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ వాణి అన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం మున్సిపల్ వార్డుల్లో తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. రోడ్లపై చెత్త వేసిన పలువురిని గుర్తించి జరిమానా విధించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. తడి, పొడి చెత్త సేకరణలో ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలన్నారు. మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుదామన్నారు. బ్లూక్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వీధి కుక్కలను పట్టుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి

కేంద్ర పథకాలతో పేదలకు మేలు

కందుకూరు, జూన్ 16(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో నిరుపేదలకు మేలు చేకూరుతోందని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర నాయకులు అర్జున్‌రెడ్డి, శ్రీరాముల యాదవ్, జంగయ్యలతో కలిసి నర్సింహారెడ్డి మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో దేశం రక్షణ రంగంలో ఎంతో పురోగతి సాధించిందన్నారు. ప్రపంచ స్థాయి దేశ రక్షణ వ్యవస్థను బీజేపీ పాలనలో ఏర్పాటు చేసుకున్నామన్నారు. అలాగే ప్రజా సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఉజ్వల ఎల్పీజీ గ్యాస్, ఉచిత రేషన్, శ్మశాన వాటికల ఏర్పాటు, ఎమెన్యూ ప్లాంటేషన్, కిసాన్ సమ్మాన్ యోజన, ఫసల్ బీమా వంటి పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎల్మటి దేవేందర్‌రెడ్డి, సాధ మల్లారెడ్డి, రాజేందర్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌గౌడ్, సత్తయ్య, ఎన్.నర్సింహారెడ్డి, భిక్షపతి, బాబురావు, మల్లేష్, పాండు, కృష్ణారెడ్డి, పర్వతాలు, భూమిరెడ్డి, రఘునందన్, అనిల్, నరేందర్ పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కమిషనర్ భాస్కర్‌రెడ్డి

కాలనీల్లో వసతుల కల్పనకు చర్యలు

కీసర రూరల్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): కాలనీల్లో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం శ్రీనివాస్‌నగర్ కాలనీలో రూ.20లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఆయన శకుస్థాపన చేసారు. కార్యక్రమంలో నాయకులు మహిపాల్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు ప్రవీణ్, స్థానికులు పాల్గొన్నారు.



నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులుయాదవ్, నాయకులు

కలెక్టర్‌ను కలిసిన ఏఎంసీ చైర్మన్

శామీర్‌పేట, జూన్ 16(ఆంధ్రజ్యోతి): మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరిని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులుయాదవ్, కొందరు మండల నాయకులు సోమవారం కలెక్టరేట్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రమేశ్, ఏఎంసీ డైరెక్టర్ బిక్షపతి, వెంకటేశ్, శ్రీనివాస్‌రెడ్డి, జి.రమేష్, యాదగిరి, భానుచందర్ పాల్గొన్నారు.



న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తున్న వైద్యాధికారి కిరణ్‌కుమార్‌గౌడ్

పౌష్టికాహారంతో టీబీ నియంత్రణ

కులకచర్ల, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారం తీసుకుంటే టీబీ వ్యాధిని నియంత్రించొచ్చని వైద్యాధికారి కిరణ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం ప్రభుత్వాసుపత్రిలో టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. టీబీ బారిన పడిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వ్యాధిని గుర్తించి వెంటనే చికిత్స చేయించుకుంటే తగ్గుతుందన్నారు. రోగులు బలవర్ధక ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, సిబ్బంది స్వరూపరాణి, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, టీబీ హెల్త్ విజిటర్ రాజునాయక్, వెంకటయ్య, సుజాత, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వారిపై
అట్రాసిటీ కేసు నమోదు

తాండూరు రూరల్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): పొలం పనులకు వెళ్లి వస్తున్న తమను కొందరు కులం పేరుతో దూషించారని బాధితులు ఫిర్యాదు చేశారని కరన్‌కోట్ ఎస్‌ఐ విఠల్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. చెనిగేష్‌పూర్‌నకు చెందిన బస్వరాజ్, లక్ష్మి ఆదివారం పొలం పనులకు వెళ్లి వస్తుండగా.. గ్రామానికి చెందిన రమేష్‌గౌడ్, నరేందర్‌గౌడ్, నానీగౌడ్, నరేష్‌గౌడ్, పవన్‌గౌడ్‌లు.. ఎరుకలి కులం పేరుతో దూషించారని ఫిర్యాదు చేశారన్నారు. అలాగే దాడిచేసి కొట్టారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్‌ఐ చెప్పారు. బాధితుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని, దూషించిన వారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. కాగా చెనిగేష్‌పూర్‌లో ఎరుకుల వారిపై దాడి చేసిన వారిని శిక్షించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

పల్లెల్లో సందడి!

(ఐదో పేజీ తరువాయి)



పేర్లను ఆయా పార్టీలు పరిశీలిస్తున్నాయి. గతంలో జెడ్పీటీసీలుగా పనిచేసిన వారు మళ్లీ పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. రిజర్వేషన్లు కలిసి రాకుంటే తమ అనుకూలులను బరిలో దించేయత్నం చేస్తున్నారు. మహిళలకు 50శాతం రిజర్వేషన్ అమల్లో ఉన్నందున తమ పరిధిలోని స్థానం మహిళలకు రిజర్వుడైతే తమ కుటుంబంలో లేడీస్‌ని రంగంలో దింపాలని భావిస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికే రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఓటర్ల జాబితా సవరణ కూడా అధికారులు పూర్తి చేశారు. ఇటీవల కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు కావడంతో గ్రామ పంచాయతీల సంఖ్య గణనీయంగా తగ్గింది. హైదరాబాద్ నగర శివార్లలోని అనేక గ్రామాలను సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. దీంతో మేడ్చల్ జిల్లాల్లో అన్ని గ్రామాలు సమీప మున్సిపాలిటీల్లో వీలినమయ్యాయి. మేడ్చల్ జిల్లాలో ఒక్క గ్రామ పంచాయతీ కూడా ఇపుడు లేకపోవడంతో ఇక్కడ జిల్లా పరిషత్, పంచాయతీ ఎన్నికలు జరగడం లేదు. ఇదిలా ఉంటే స్థానిక ఎన్నికల్లో సత్తాచాటేందుకు అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ వ్యూహరచన చేస్తున్నాయి.

అధికారులు సన్నద్ధం

స్థానిక ఎన్నికలకు అధికారయంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధమైంది. ఇప్పటికే అధికారులు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కసరత్తు దాదాపు పూర్తి చేశారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఓటర్ల జాబితా సవరణ ఇంతకు ముందే పూర్తి చేశారు. ఎన్నికల సిబ్బందితో కూడా క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహించారు. అలాగే పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు బ్యాలెట్ బాక్సులు కూడా అధికారులు సిద్ధం చేశారు. ఓటర్ల సంఖ్య ఆధారంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు వీటికి అనుగుణంగా బ్యాలెట్ బాక్సులు రెడీ చేశారు. పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి సిబ్బంది నియామకాలు చేపట్టారు. పంచాయతీ ఎన్నికలకు గుర్తులు కూడా ఖరారు చేశారు. సర్పంచి స్థానాలకు సంబంధించి 30 గుర్తులు ఖరారు చేయగా, వార్డు సభ్యులకు 20 గుర్తులు ఖరారు చేశారు. సర్పంచ్ పోలింగ్‌కు పింక్ కలర్ బ్యాలెట్ పత్రం, వార్డు సభ్యుల ఎన్నికకు తెలుపు రంగు బ్యాలెట్ పత్రం సిద్ధం చేస్తున్నారు. బ్యాలెట్ ముద్రణకు జిల్లా స్థాయిలో టెండర్లు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఎన్నికలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల గుర్తులతో పాటు స్వతంత్ర అభ్యర్థుల కోసం మరికొన్ని గుర్తులు సిద్ధం చేస్తున్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఎన్ని విడతలుగా నిర్వహిస్తారనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు.

అధికార పార్టీకి సవాల్

స్థానిక ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా క్షేత్రస్థాయిలో ఇంకా ఆ పార్టీ పూర్తిస్థాయిలో బలపడలేదు. దీంతో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు అధికార పార్టీకి ప్రతిష్ఠాత్మకంగా మారనున్నాయి. గ్రామాలు, పురపాలికల్లో పట్టుపెంచుకునేందుకు అధికార పార్టీ వ్యూహరచన చేస్తోంది. ఇటీవల మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల 150వ వార్షికోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి వచ్చే స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ ఎన్నికల్లో నూటికి నూరుశాతం గెలవాలని, ఈ బాధ్యతలను స్థానిక ఎమ్మెల్యేలు, నేతలు తీసుకోవాలని చెప్పారు. అయితే ఇంత వరకు పార్టీ ఈ మేర బలపడలేదు. క్షేత్రస్థాయిలో అధికార పార్టీ నేతల మధ్య సఖ్యత లేదు. ఎవరికీ వారే యమునాతీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం అంతంత మాత్రంగానే ఉంది. ముఖ్యంగా నగర శివార్లలో అధికార పార్టీ ఇప్పటికీ గట్టిపట్టు సాధించలేదు. పార్టీ కార్యక్రమాలు కూడా తూతూ మంత్రంగానే సాగుతున్నాయి. కనీసం మీడియాకు కూడా సమాచారం ఇవ్వకుండా పార్టీ కార్యక్రమాలు నిర్వహించి మమ అనిపిస్తున్నారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో మాత్రమే కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో పూర్తిస్థాయిలో స్థానాలు సాధించింది. తరువాత అధికారంలో ఉన్నప్పటికీ స్థానిక సంస్థల్లో అంతగా బలం చూపలేకపోయింది. అయితే ఇపుడు పూర్వవైభం కోసం కాంగ్రెస్ చమటోడ్చాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉంటే ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు కొన్ని ప్రాంతాల్లో బలంగా ఉన్నాయి. ముఖ్యంగా నగర శివార్లలో బీజేపీ, బీఆర్ఎస్‌లకు మంచి కేడర్ ఉంది. అధికార పార్టీ వైఫల్యాలపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నాయి.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్రతీ ఒక్కరు యోగా చేయాలి

యాచారం, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు నిత్యం యోగా సాధన చేయాలని, యోగా చేస్తే ఆరోగ్యంగా ఉంటామని మండల వైద్యురాలు ప్రియాంక తెలిపారు. సోమవారం యాచారంలో యోగాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా గొప్పతనాన్ని తెలియజెప్పారు. 21న సామూహిక యోగా కార్యక్రమాలతో ప్రజలను చైతన్యపర్చాలన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

తలకొండపల్లి, జూన్ 16(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం ఏర్పాటు కోసం గట్టిప్పలపల్లి గ్రామస్తులు పోరాటం ఉధృతం చేశారు. నిరసనలు కొనసాగిస్తున్నారు. మండలంలోని గట్టిప్పలపల్లిని మండల కేంద్రం చేయాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 231వ రోజుకు చేరాయి. దీక్షల్లో జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నేతలు, యువకులు పాల్గొన్నారు. దీక్షలకు సంఘీభావంగా నిరసన ర్యాలీలు చేపట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల వరకు గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించకపోతే ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. 11 పంచాయతీలతో మండల కేంద్రం చేయాలని కోరుతున్నారు.

స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలి



మాట్లాడుతున్న కల్యాణ్‌నాయక్

కల్వాల్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి రానున్న స్థానిక ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సిద్ధం కావాలని బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రావు, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్, పార్టీ రాష్ట్ర నాయకుడు కండె హరిప్రసాద్, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయిలాల్‌నాయక్‌లు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఘైసిగండిలో సోమవారం గిరిజన మోర్చా ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు దోనాదుల మహేశ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి అనుసరించాల్సిన వ్యూహం, మోదీ సర్కార్ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. 18నెలలైనా ఆరు గ్యారంటీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటీ పూర్తిగా అమలు చేయలేదన్నారు. పేదల నుంచి వందలాది దరఖాస్తులు స్వీకరించి పదుల సంఖ్యలో మంజూరు చేస్తున్న ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు, అనర్హులకే మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. అనేక సంక్షేమ పథకాలు కేంద్రం సహకారంతో కొనసాగుతున్నాయని నేతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల నాయకులు రెడ్యానాయక్, భగీరథ, రాందాస్, మన్య, శంకర్‌నాయక్, వెంకటేశ్, విక్రాంత్, శ్రీశైలం, శ్రీను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



గిరిజన భవన్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఆమనగల్లు, జూన్ 16(ఆంధ్రజ్యోతి): గిరిజనుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. శంకర్‌కొండ తండాలో ఐటీడీఏ ద్వారా రూ.60లక్షలతో నిర్మించే గిరిజన భవన్‌కు సోమవారం అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా నాయకుడు, చెంచు యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మండ్లీ రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రూ.12,600కోట్లతో ఇందిర సౌరగిరి జల వికాస పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. దీంతో ఎస్టీ రైతుల భూముల్లో బోర్లు వేయించి సౌర విద్యుత్ పంపుసెట్లను ఉచితంగా అందజేస్తోందన్నారు. లక్ష మంది గిరిజనులకు ఉపాధి కల్పించేందుకు రూ.1,360కోట్లు కేటాయించారని వెల్లడించారు. అన్ని తండాలు, చెంచుగూడాలకు బీటీ రోడ్లు వేస్తున్నట్టు చెప్పారు. నియోజకవర్గంలో రూ.600 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ట్రైబల్ వేల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.బాలు, డీఈఈ నిత్యానందం, ఏఈ నిత్యానందస్వామి, ఎంపీడీవో మాధురి, జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, ఏఎంసీ వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జగన్, నాయకులు దారెడ్డి అంజన్‌రెడ్డి, కృష్ణనాయక్, పత్యానాయక్, వెంకట్‌రెడ్డి, పర్వతాలు, బాబ, విజయ్, నరేశ్, విజయ్‌రాథోడ్, ఫరీద్, మల్లయ్య, శ్రీశైలం, రవీందర్, లక్ష్మణ్, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యతోనే భవిత



అక్షరాభ్యాస కార్యక్రమంలో బీఎస్.ఆంజనేయులు, భీమ్‌రెడ్డి

కులకచర్ల, జూన్ 16(ఆంధ్రజ్యోతి): బాల్యంలో విద్య అభ్యసించడం ద్వారా భవితకు వెలుగునిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు అన్నారు. సోమవారం అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, ఎంపీడీవో రామకృష్ణతో కలిసి పాల్గొన్నారు. చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు పాల్గొన్నారు.

నేడు షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం



ఇబ్రహీంపట్నం, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌కు మోక్షం లభించనుంది. 'నిర్మించి మూడేళ్లు.. మోక్షమెప్పుడో?' శీర్షికన ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. రూ.1.2కోట్లతో 17మడిగెలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించారు. నాగార్జునసాగర్ రహదారి పక్కన ఉన్న ఈ మడిగెలకు డిమాండ్ ఉంది. కాగా నేటి(మంగళవారం) సాయంత్రం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఈ కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తారని ఏఎంసీ చైర్మన్ కె.గురునాథ్‌రెడ్డి తెలిపారు. ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. మరో 15రోజుల్లో మడిగెల కేటాయింపునకు వేలం నిర్వహిస్తామని తెలిపారు.



స్నేహ మహిళా బ్యాంకు వద్ద ఆందోళన చేస్తున్న మహిళలు

మహిళా బ్యాంకును పంచాయతీకి తరలించాలి

కీసర రూరల్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): స్నేహ మహిళా బ్యాంకును కీసర గ్రామ పంచాయతీ కార్యాలయంలోకి తరలించాలని మహిళా సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం బ్యాంకు వద్ద ఆందోళనకు దిగారు. మహిళా బ్యాంకు ప్రస్తుత భవనాన్ని నవోదయ స్కూల్‌కు కేటాయించారు. మహిళా బ్యాంకును కీసర పంచాయతీ ఆఫీసులో కొనసాగించాలని కొందరు, ప్రాథమిక ఆరోగ్యకేంద్ర ఆవరణలోని భవనంలో నిర్వహించాలని మరికొందరు సూచించారు. అందుకు కలెక్టర్ అనుమతి పొందారు. దీంతో కొందరు ఆందోళనకు దిగారు. పీహెచ్‌సీలో బ్యాంక్‌తో రోగులకు ఇబ్బంది కలుగుతుందని, కీసర పంచాయతీ కార్యాలయానికి తరలిస్తే సమస్యలుండవని వాదిస్తున్నారు.

ఎన్నికల్లో సత్తా చాటాలి



శ్రీనునాయక్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తలకొండపల్లి, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ శ్రీనునాయక్ పిలుపునిచ్చారు. ప్రగతి నిరోధక విపక్షాలకు గుణపాఠం తప్పదన్నారు. మండలంలో సోమవారం శ్రీనునాయక్ పర్యటించి శ్రేణులతో సమావేశాలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయ కల్పిస్తూ పాలన చేస్తోందన్నారు. తండాల్లో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అజీమ్, నాయకులు బొల్ల యాదగిరి, నరేశ్, శ్రీను, దేవేందర్ పాల్గొన్నారు.

ముమ్మరంగా 'నవోదయ' పనులు

కీసర రూరల్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): నవోదయ పాఠశాల ఏర్పాటుకు పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. మేడ్చల్ జిల్లాకు మంజూరైన కేంద్ర ప్రభుత్వ నవోదయ పాఠశాలను దమ్మాయిగుడ మున్సిపాలిటీ కీసర టౌన్‌లోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయ పాత భవనంలో ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఈ సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆరో తరగతిలో ప్రవేశంపొందిన బాలబాలికలు మొత్తం 80 మంది ఇక్కడ చదువుతారు. పాత ఎంపీడీవో కార్యాలయంలో తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే పక్కనే ఉన్న స్నేహ మహిళా బ్యాంకు భవనంలో బాలికల హాస్టల్, పాత బీసీ బాలికల హాస్టల్ భవనంలో బాలుర హాస్టల్‌కు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా భవనాలకు చిన్నచిన్న మరమ్మతులు వేసి రంగులు వేశారు. కాగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ యంనంపేట్‌లో నవోదయ శాశ్వత భవన నిర్మాణానికి 25ఎకరాల స్థలాన్ని కేటాయించారు. అక్కడ నిర్మాణాలు పూర్తయ్యేంత ఇక్కడ పాఠశాలను కొనసాగిస్తారు.



భవనానికి వేసిన రంగులు

మున్సిపల్ సిబ్బంది దౌర్జన్యంపై వ్యాపారి ఆవేదన

ఘట్‌కేసర్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది దుకాణదారులపై దౌర్జన్యానికి దిగుతున్నారని పలువురు దుకాణదారులు తీవ్ర ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఆర్‌ఓ (రెవెన్యూఅధికారి)కవిత మున్సిపల్ సిబ్బందితో కలిసి సోమవారం ట్రేడ్ లైసెన్స్‌లేని కారణంగా ఘట్‌కేసర్‌లోని ఈడబ్ల్యూఎస్ కాలనీలోని దుకాణదారుడు నవీన్‌కు రూ.10వేల జరిమానా విధించారు. అట్టి నగదు చెల్లించడంలేదని మున్సిపల్ సిబ్బంది దుకాణదారుడితో గొడవకు దిగారు. దుకాణాన్ని మూసివేయాలని షటర్‌ను కిందికి లాగుతున్న సమయంలో దుకాణారుడి ముఖానికి గాయమైంది. ఇంతలో స్థానికులు పెద్దఎత్తున గుమిగూడి ఇదేమి దౌర్జన్యం అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. తామేమి చేయలేదని మున్సిపల్ సిబ్బంది బుకాయించడంతో దుకాణదారుడు సీసీపు టేజీలను బయటపెట్టడంతో సిబ్బంది అక్కడి నుండి ముందుకు వెళ్లిపోయారు. మున్సిపల్ సిబ్బంది దౌర్జన్యంపై మున్సిపల్ కమిషనర్‌కు, కలెక్టర్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేస్తానని బాధితుడు నవీన్ తెలిపాడు. ఈవిషయమై ఆర్‌వో కవితను వివరణ కోరగా దుకాణాల ముందు అపరిశుభ్రత వాతావరణంలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు నిర్వహిస్తుండటంతో జరిమానా విధించినందుకు కావాలని రాద్ధాంతం చేశాడని తెలిపారు.

'ప్రొటోకాల్ పాటించడంలేదు'

ఘట్‌కేసర్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): అధికార పార్టీ నాయకులు ప్రొటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడంలేదని ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్, బీజేపీ, టీడీపీ నాయకులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇటీవల మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అధికారిక కార్యక్రమాల్లో ఓడిపోయిన నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పెత్తనం చెలాయిస్తున్నారని ఫిర్యాదులో వివరించారు. చోద్యం చూస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కిచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సంజీవ, మహిపాల్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

పెద్దచెరువు కట్టకు ముప్పు

- నవాంధ్గిలో చెరువు తూము వద్ద గండి
- కట్ట తెగిపోయే అవకాశం
- శిథిలావస్థకు చేరిన నీటి కాలువలు
- ఆందోళనలో ఆయకట్టు రైతులు


నవాంధ్గీ పెద్ద చెరువు


తూము గండి పడగా మత్స్యకారులు పూడ్చిన మట్టి

బషీరాబాద్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): నవాంధ్గీ పెద్దచెరువు కట్టకు ముప్పువాటిల్లే ప్రమాదముందని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈచెరువు తూము వద్ద గండి పడగా ప్రస్తుతానికి చెరువులో నీటి సామర్థ్యం తక్కువగా ఉండటంతో నీరు వృథా కావడంలేదు. వర్షాలు కురిస్తే చెరువులో నీరు వృథాగా పోయే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. మండలంలోని నవాంధ్గీ పెద్దచెరువు సుమారు 36ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, 180ఎకరాల ఆయకట్టు భూమి చెరువు కింద ఉంది. గతేడాది ఆయకట్టు కింద రెండు పంటలు సాగు చేసిన రైతులు, ఈ ఏడాది ఆ పరిస్థితి కనిపించడంలేదని ఆందోళన చెందుతున్నారు. ఈ పెద్ద చెరువుకు రెండు తూములుండగా, ఒక తూము వద్ద పెద్ద గండిపడి ప్రమాదకారంగా మారింది. మత్స్యకారులు నీరు వృథా కాకుండా తూము వద్ద తాత్కాలికంగా మట్టిపోసి గండి పూడ్చివేశారు. అదేవిధంగా చెరువు కింద సాగునీటి కాల్వలు దశాబ్దాలుగా మరమ్మతులకు నోచుకోక పిచ్చిమొక్కలు, పూడికతో కూరుకుపోయినా పట్టించుకునే వారు కరువయ్యారని ఆయకట్టు రైతులు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో తమ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. సంబంధిత శాఖ అధికారుల దృష్టికి మూడు నెలల కింద తీసుకెళ్లామని, అప్పట్లో అధికారులు తూము వద్ద పడిన గండి, కట్టపై పలుచోట్ల డ్యామేజీని స్వయంగా పరిశీలించి వెళ్లినట్లు ఆయకట్టు రైతులు ఆరోపించారు. ఈ పెద్దచెరువు సాగు నీరు, తాగునీరు అందించడంతో పాటు మత్స్యకారులకు జీవనోపాధి కల్పిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆయకట్టు రైతులు పలువురు కోరుతున్నారు.

అధ్వానంగా చెరువు తూము



నవాంధ్గీ పెద్దచెరువు తూము అధ్వానంగా తయారైంది. చెరువు తూముకు పడ్డా గండి మరమ్మతుకు నోచుకోక, ఈ సారి వర్షాకాలం నీరు నిల్వడం కష్టామే. పలుచోట్ల చెరువు కట్ట కుంగిపోవడంతో తెగిపోయే అవకాశం ఉంది. అధికారులు వెంటనే స్పందించి చెరువుకట్ట, తూము మరమ్మతుకు తగిన చర్యలు తీసుకోవాలి. - ఆయకట్టు రైతులు
రామారావు, కొండాల్‌రెడ్డి, సాయప్ప

క్రైం కార్నర్

డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తి రిమాండ్


నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్ విక్రయిస్తున్న ఓవ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టుచేశారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కాప్రా పద్మశాలి టౌన్‌షిప్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్నారనే సమాచారంతో స్టేట్‌ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ బృందం సోదాలు చేపట్టింది. ఓ కారును తనిఖీచేసి 3.20 గ్రాముల ఎండీఎంఏ, 12.34గ్రాముల ఓజీకుష్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు యోగేష్(35) అరెస్టుచేసి ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. ఆర్‌కేపురంలోని అశ్విన్ నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి కాప్రా పరిసరాల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. నిందితున్ని సోమవారం సాయంత్రం రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరు నిందితులను ఘట్‌కేసర్ పోలీసులు అరెస్టుచేసి బియ్యంతో పాటు టాటా ఏస్ వాహనాన్ని సీజ్ చేశారు. అడ్మిన్ ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధి ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెంబర్ 9 వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. అనుమానాస్పదంగా వచ్చిన టాటా ఏస్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 2.5టన్నుల రేషన్‌బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. తుర్కపల్లికి చెందిన భూక్య కిరణ్‌నాయక్, భూక్య శ్రీకాంత్‌నాయక్, తిరుపతిలను అరెస్టు చేశారు. బియ్యం, టాటా ఏస్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్ఐ తెలిపారు.

యువకుడి అదృశ్యం


దినేష్ నాయక్

మూడుచింతలపల్లి, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): యువకుడు అదృశ్యమైన ఘటన శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తూంకుంటకు చెందిన గోపాల్‌నాయక్ కుమారుడు దినేష్‌నాయక్(19) చదువుమధ్యలో ఆపేసి ఏపనీ చేయకుండా ఇంట్లోనే ఉంటున్నాడు. ఈ విషయమై తండ్రి దినేష్‌తో చదువుకోమని మందలించగా ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. మామూలుగా మందలించిన ప్రతీసారి 4-5రోజుల తర్వాత మళ్లీ ఇంటికి వచ్చేవాడు. కాగా గతనెల 18న మధ్యాహ్నం పని కోసం బయటకు వెళ్తున్నానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బోరు మోటార్ చోరీ

దోమ, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వెనక భాగంలో ఆదివారం రాత్రి బోరు మోటార్ చోరీకి గురైంది. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రైతులతో సీఎం ముఖాముఖి

- రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం ప్రసంగం
- పాల్గొన్న అధికారులు, నాయకులు, అన్నదాతలు

వికారాబాద్ జిల్లాలోని పలు గ్రామాల్లోని రైతువేదికల్లో సోమవారం సాయంత్రం రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి నిర్వహించారు. సీఎంతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రైతుభరోసా నిధులు తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. వానాకాలం సీజన్ రైతు భరోసా, వివిధ పథకాలపై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.
- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, జూన్ 16


మోమిన్‌పేట్: రైతు నేస్తంలో ఆర్డీవో వాసుచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి


దోమ మండలం శివారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి


కొడంగల్: పర్సాపూర్‌లో వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న రైతులు


పరిగి: నస్కల్ రైతు వేదికలో రైతు నేస్తంలో పరిగి ఏఎంసీ చైర్మన్ పరశురాంరెడ్డి


పూడూరు: కంకల్ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ వీక్షిస్తున్న రైతులు


తాండూరు రూరల్: అంతారం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ వీక్షిస్తున్న రైతులు


చౌడాపూర్: రైతు నేస్తం కార్యక్రమంలో అధికారులు, నాయకులు


యాలాల: రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో తహసీల్దార్ వెంకటస్వామి

విద్యార్థులు లక్ష్య సాధనతో చదవాలి

నవాబుపేట, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు లక్ష్య సాధనతో చదవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. తరగతి గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, నోటు బుక్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రామ్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గీతాసింగ్‌నాయక్, ప్రిన్సిపాల్ శ్రీలత, నాయకులు పాల్గొన్నారు.

రైతు భరోసా, రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయాలి

పరిగి, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): రైతుభరోసా, పంటరుణాల మాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరుతూ, తెలంగాణ కిసాన్‌సంఘ్ ఆధ్వర్యంలో సోమవారం పరిగి తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్, తహసీల్దార్‌లకు వినతిపత్రాన్ని అందజేశారు. టీకేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అందె విజయ్‌కుమార్ మాట్లాడుతూ రుణమాఫీ సగం మంది రైతులకు కూడా కాలేదన్నారు. ఎన్‌పీఏ ఖాతాల రైతులకు అసలు మాఫీ కాలేదన్నారు. ప్రతీరైతు కుటుంబానికి రూ.2లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

పాఠశాల ప్రహరీ, వంట గది నిర్మాణానికి భూమి పూజ

దుద్యాల, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఈర్లపల్లి గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాల చుట్టూ ప్రహరీ, వంటగది నిర్మాణానికి ప్రభుత్వం రూ.15లక్షలు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్ అధికారులు సోమవారం సురేందర్‌రెడ్డితో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సూర్యప్రకాశ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవినాయక్, నాయకులు పిట్ల మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఇళ్ల మంజూరుకు డబ్బులు అడగలేదు'

తాండూరు రూరల్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం తాను ఎవరి వద్ద డబ్బులు అడగలేదని చంద్రవంచ గ్రామ మాజీ సర్పంచ్ బిశ్రీదేవి విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు తాను రూ.50వేలు అడిగానని గ్రామానికి చెందిన మేతరి లక్ష్మీ లేనిపోని నింద వేస్తున్నారని, ఇది పూర్తిగా అబద్ధమని ఆమె కొట్టిపారేశారు. పార్టీలో ఓర్వలేకనే కొందరు గిట్టనివారు గ్రామస్తులతో ఇలా ఆరోపణలు చేయిస్తున్నారని తెలిపారు. డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆధారాలు చూపించాలని మేతరి లక్ష్మీకి సవాల్ చేశారు.

విద్యార్థులకు రెయిన్ కోట్స్ పంపిణీ



మేడ్చల్ టౌన్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): గుండ్లపోచంపల్లి మున్సిపల్ గౌడవెల్లి పరిధిలో గల కృషి ఆశ్రమంలోని విద్యార్థులకు సోమవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి రెయిన్ కోట్స్ పంపిణీ చేశారు. విద్యార్థులకు రెయిన్ కోట్స్‌ను అందజేసిన బీఆర్ఎస్ నాయకుడు జగన్‌రెడ్డిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పద్మజగన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బడిబాట.. ఉత్తిమాట!

(ఐదో పేజీ తరువాయి)

జిల్లాలోని ఆయా నియోజకవర్గాలు, మండలకేంద్రాల్లో ప్రజాప్రతినిధులు లేకపోవడంతో ఉపాధ్యాయులే లాంఛనంగా ప్రారంభించారు. 12న పాఠశాలల ప్రారంభం కావడంతో ఉపాధ్యాయులు మాత్రమే బడికి వచ్చిన పిల్లలతో ర్యాలీలు నిర్వహిస్తూ తూతూ మంత్రంగా కొనసాగిస్తున్నారు. ఫలితంగా కొత్తగా బడిలో చేరేవారి విద్యార్థుల తక్కువగా నమోదైంది.

నామమాత్రంగానే చేరికలు

కాగా, విద్యార్థుల వివరాలను ఏ రోజుకారోజు చైల్డ్ ఇన్ఫో పోర్టల్‌లో నమోదు చేయాల్సి ఉంది. ఈపోర్టల్‌లో సోమవారం వరకు నమోదు చేసిన వివరాల ప్రకారం జిల్లాలో కేవలం 2,079 మంది చిన్నారులు మాత్రమే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చేరారు. ఇంకా పెద్ద సంఖ్యలో చిన్నారులు పాఠశాలల్లో చేరాల్సి ఉంది. జిల్లా, మండలస్థాయిలో పర్యవేక్షణ కొరవడి ఉపాధ్యాయులు బడిబాటపై అంతగా ఆసక్తి చూపడంలేదని స్పష్టమౌతుంది. 15రోజుల పాటు నిర్వహించే బడిబాటలో కొంతమంది ఉపాధ్యాయులు ఊరురా తిరిగి విద్యార్థులను తమ బడిలో చేర్పించేందుకు ఆసక్తి చూపినా ఎక్కువ మంది ఉపాధ్యాయులు మాత్రం ఈ కార్యక్రమం తమది కాదన్నట్లుగా నిర్లక్ష్యం ప్రదర్శించారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆగస్టు వరకు విద్యార్థుల ప్రవేశాలకు గడువు ఉన్నందున అప్పటి వరకు బడీడు కలిగిన ప్రతీవిద్యార్థి బడిలో చేరేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు విద్యాశాఖాధికారులు తెలుపుతున్నారు.

పత్తాలేని కళాకారులు..

ప్రభుత్వ సంక్షేమపథకాలపై ఆట, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించే తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కళాకారులు బడిబాట కార్యక్రమాల్లో కనిపించడం లేదు. ప్రభుత్వం కోట్ల రూపాయల ఖర్చుతో ప్రభుత్వ బడుల్లో వసతులను కల్పిస్తుంది. గతంలో లేని విధంగా ఈ విద్యా సంవత్సరం పాఠశాల పునఃప్రారంభం రోజే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందించారు. మధ్యాహ్న భోజనంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి శుభ్రతపై అవగాహన కల్పించారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు బోధనలో మెలకువలపై శిక్షణ అందించారు. బడిబాట కార్యక్రమాల్లో కళాకారుల ప్రదర్శనలతో ప్రజలకు అవగాహన కల్పించాల్సింది.

సత్తాచాటిన బాలికలు

(ఐదో పేజీ తరువాయి)

హాజరు కాగా, వారిలో 2,119 మంది ఉత్తీర్ణత సాధించి 55.62 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకెండియర్ పరీక్షల్లో జనరల్ విభాగంలో 2,379 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, వారిలో 798 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 33.54 శాతం నమోదు చేసుకున్నారు.

గతేడాది కంటే మెరుగు

గతేడాది ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలో ఫస్టియర్‌లో 53.44 శాతం ఉత్తీర్ణత సాధించగా, సెకెండియర్‌లో 31.88 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా, ఈసారి ఫస్టియర్, సెకెండియర్ పరీక్షల్లో జనరల్, ఒకేషనల్ విభాగాల్లో గత ఏడాది కంటే మెరుగైన ఉత్తీర్ణత సాధించారని ఇంటర్ విద్య నోడల్ అధికారి శంకర్ నాయక్ తెలిపారు. జనరల్, ఒకేషనల్ కలిపి ఫస్టియర్‌లో 56.64 శాతం, సెకెండియర్‌లో 36.66 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తీర్ణులైన, మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

రెండో సంవత్సరం(జనరల్ విభాగం)			
	హాజరు	ఉత్తీర్ణత	శాతం
బాలురు	1410	397	28.16
బాలికలు	969	401	41.38
మొత్తం	2,379	798	33.54
ఒకేషనల్ విభాగం			
బాలురు	261	149	57.09
బాలికలు	104	59	56.73
మొత్తం	365	208	56.99

మేడ్చల్ జిల్లాలో 48.68 శాతం ఉత్తీర్ణత

మేడ్చల్, జూన్ 16(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో 48.68 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో 15,832 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 7,707 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలురు 10,046 మంది పరీక్షలకు హాజరు కాగా 4,660 మంది 46.39 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 5,786 మంది పరీక్షలకు హాజరుకాగా అందులో 3,047 మంది 52.66 శాతం ఉత్తీర్ణత సాధించారు.

సంక్షిప్తంగా..

ఎస్సీ విద్యార్థులకు ఉచితంగా ప్రవేశం

శామీర్‌పేట: ఎస్సీ విద్యార్థులకు ఉచితంగా విద్యనందిస్తున్న విజ్ఞాన భారతి హైస్కూల్ కరెస్పాండెంట్ గోనె హన్మంతరావు సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్‌గా ఎంపికైందన్నారు. ఈ క్రమంలో ఎస్సీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో పాఠశాలలో 25 మంది విద్యార్థులకు ఒకటవ తరగతిలో ఉచిత ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు చేయూత

మోమిన్‌పేట్: ఎన్కతలలోని ప్రాథమిక పాఠశాలలో 60మంది విద్యార్థులకు కానిస్టేబుల్ నరేందర్‌రెడ్డి సోమవారం టై, బెల్టులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

మేడ్చల్ టౌన్: నీట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన మేడ్చల్ పట్టణ స్ఫూర్తి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులకు సోమవారం కళాశాల యాజమాన్యం సన్మానించింది. మండలంలోని రాజబొల్లారం గ్రామానికి చెందిన కరంతోట్ బబ్లునాయక్ 826 ర్యాంకును సాధించగా అభినందించారు.

సామూహిక అక్షరభ్యాసం

పూడూరు: మండలంలోని ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో సాయిరెడ్డి, ఎంపీడీవో పాండు, హెచ్ఎం అంజిలయ్య, అమ్మ ఆదరణ కమిటీ చైర్‌పర్సన్ ఫరీదా పాల్గొని విద్యార్థులకు సామూహిక అక్షరభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం బందయ్య, పంచాయతీ కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను గౌరవించాలి

(ఐదో పేజీ తరువాయి)

సందర్శించి ఆసామగ్రిని తయారుచేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రేణుకాదేవి, మండల విద్యాధికారి బాబుసింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, ఎస్ఎంసీ చైర్మన్ విజయలక్ష్మి, వీరేశం, రామ్‌మస్తా, సీఎంవో రజని కుమారి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందేలా..

ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా వచ్చిన ప్రజల నుంచి అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సుధీర్, ఆర్డీవో వాసుచంద్రలతో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇళ్లనిర్మాణాలు, బడిబాట, ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించాలని సూచించారు. మంజూరైన ఇళ్లగ్రౌండింగ్ పూర్తిచేసి పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు. కాగా, ప్రజావాణిలో మొత్తం 84 అర్జీలు వచ్చినట్లు తెలిపారు.

లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

చౌడాపూర్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్ ప్రొసిడింగ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ నాగరాజు పాల్గొన్నారు.

దౌల్తాబాద్: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మాజీ సర్పంచ్ హేమలత, నర్సింహులు, కమిటీ సభ్యులు కుర్వ నాగప్ప, నర్సింహులు ప్రొసీడింగ్‌లు అందజేశారు.

పెద్దేముల్: మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్‌ను స్థానిక తహసీల్దారు వెంకటేష్ ప్రసాద్‌తో కలిసి టీపీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్ నాయక్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభారాణి, లాలయ్య, జితేందర్‌రెడ్డి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల: ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్ తిరుమలాపూర్‌లో ఇంటి నిర్మాణానికి భూమి పూజచేసి లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు అందజేశారు.

బొంరాస్‌పేట్: తుంకిమెట్ల, బొట్లవనితండాల్లో రెండో విడత మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల మంజూర్ పత్రాలను పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్నగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

కొడంగల్ రూరల్: మండలంలోని పెద్దనందిగామలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్‌లను పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ లబ్ధిదారులకు సోమవారం అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలలో 31మంది విద్యార్థుల చేరిక

దుద్యాల, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): కుదురుమళ్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో 31మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిరంజన్‌రెడ్డి, సాయప్ప, పంచాయతీ కార్యదర్శి రాధ, మాజీ ఎంపీటీసీ జనార్ధన్‌గౌడ్ పాల్గొన్నారు.


ఎస్సీ కాలనీలో అంగన్వాడీ బాట


నాగారంలో అంగన్వాడీ బాట నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్ స్వరూప

కీసర రూరల్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): నాగారం మున్సిపాలిటీ ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ కేంద్ర పరిధిలో సోమవారం అంగన్వాడీ బాట నిర్వహించారు. సూపర్‌వైజర్ అంజమ్మ, అంగన్వాడీ టీచర్ స్వరూప కాలనీల్లో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి తమ చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. అనంతరం అంగన్వాడీ సెంటర్‌లో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిలలు, చిన్నారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

పరిగి: గ్రామీణులు అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో మోహరున్నిసాబేగం అన్నారు. అమ్మమాట-అంగన్‌వాడీ బాటలో భాగంగా సోమవారం పరిగి మున్సిపాలిటీ పరిధిలోని బోయవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా సుధాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు


అనంత పద్మనాభస్వామిని దర్శించుకుంటున్న సుధాకర్

వికారాబాద్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థసుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ముందుగా అనంతపద్మనాభస్వామిని కుటుంబసభ్యులు, అభిమానులతో కలిసి దర్శించుకున్న అనంతరం వికారాబాద్ పట్టణంలో అభిమానులు గజమాలతో సత్కరించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సత్యభారతి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన వేడుకల్లో అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి

పెద్దేముల్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా చేపట్టాలని హౌజింగ్ డీఈఈ కలీం అన్నారు. మంబాపూర్, చైతన్యనగర్, కందనెల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు.

తాండూరు రూరల్: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు వేగవంతంగా నిర్వహించుకోవాలని తాండూరు మండల హౌసింగ్ ఏఈ రహీం కోరారు. గౌతాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెర్నె నాగప్ప ఆధ్వర్యంలో సోమవారం భూమిపూజ నిర్వహించారు.

బీజేపీ మేడ్చల్ పట్టణ నూతన కార్యవర్గం

మేడ్చల్ టౌన్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): బీజేపీ మేడ్చల్ పట్టణ నూతన కార్యవర్గాన్ని పార్టీ పట్టణ అధ్యక్షురాలి శైలజ సమక్షంలో సోమవారం ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వంశీ విజయ్, ఉపాధ్యక్షులుగా సర్వేశ్వర్ రెడ్డి, మైసరి రాజు, పెంజర్ల మల్లేష్ యాదవ్, కోశాధికారిగా తాళ్లపల్లి ఉపేందర్ గుప్తా, కార్యదర్శులుగా బండి విష్ణుగౌడ్, బొక్క సురేందర్‌రెడ్డితో పాటు పలువురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.